## మంబాపూర్ వద్ద రూ.లక్షా 90 వేలు సీజ్



వాహనాలను తనిఖీ చేస్తున్న ఎస్ఐ

**పెద్దేముల్, అక్టోబరు 31, ప్రభాతవార్త:** శాసనసభ ఎన్నికలను పురస్కరించుకొని వాహానాల తనిఖీలలో భాగంగా రూ.లక్షా 90 వేలు సీజ్ అయిన సంఘటన పెద్దేముల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో మంగళవారం చోటుచేసుకుంది. పెద్దేముల్ ఎస్ఐ కాశీనాథ్ తెలిపిన వివరాల ప్రకారం..పెద్దేముల్ మండలం మంబాపూర్‌లో మద్యాహ్నం 12 గంటల ప్రాంతంలో ఓవాహనాన్ని తనిఖీ చేయగా అందులో రూ. లక్షా 90 వేలు ఉన్నట్లు గుర్తించి వాటిని సీజ్ చేసినట్లు చెప్పారు.

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

## చెక్ పోస్టుల వద నిఘా పెంచాలి

**- మద్యం, డబ్బు, డ్రగ్స్ అక్రమ రవాణాపై నిఘా ఉంచాలి**

**- అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలి**

**- వికారాబాద్ జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి**



చెక్ పోస్టు వద్ద పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్.

**తాండూరు, అక్టోబరు 31, ప్రభాతవార్త:** అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని సరిహాద్దు చెక్ పోస్టుల వద్ద నిఘాను పెంచాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి, జిల్లా ఎస్పీ కోటిరెడ్డితో కలిసి తాండూరు నియోజకవర్గం కరణ్‌కోట్ పోటీస్టేషన్ పరిధిలోని కోత్లాపూర్ వద్ద ఏర్పాటు చేసిన అంతరాష్ట్ర సరిహాద్దు చెక్ పోస్టును క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్బంగా చెక్ పోస్టు వద్ద విధులు నిర్వహిస్తున్న అధికారులకు, సిబ్బందికి తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఎన్నికల నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలని తెలిపారు. నిబంధనల మేరకు విధులు నిర్వహిస్తూనే సరిహాద్దు నుండి అక్రమంగా మద్యం, డ్రగ్స్, డబ్బు తరలించే వాహనాలపై దృష్టి సారించాలని అన్నారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని సూచించారు. చెక్ పోస్టుల వద్ద ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు జిల్లా ఎన్నికల అధికారికి అనుసంధానం ఉంటుందని, ఎన్నికల కమిషన్ కూడా ఎప్పటికప్పుడు వీక్షిస్తుందని తెలిపారు. వాహానాల తనిఖీలలో విరామం లేకుండా నిరంతరం సీసీ కెమెరాలలో రికార్డు అయ్యే విధంగా ఎప్పటికప్పుడు పరిశీలించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. చెక్ పోస్టు వద్ద రెవెన్యూ, పోలీసు, ఎక్సైజ్ శాఖల అధికారులు సమన్వయంతో కలిసి విధులు నిర్వహించాలని తెలిపారు. అనంతరం తాండూరు పట్టణంలోని సెంట్‌మార్క్స్ స్కూల్ లో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను సందర్శించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రం వద్ద మౌళిక సదుపాయాలు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనం తరం తాండూరు ఆర్డీఓ, ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ఎన్నికల్లో భాగంగా నిర్వహి స్తున్న వివిద విభాగాలను కలెక్టర్ పరిశీలించారు.కార్యక్రమంలో తాండూరు ఆర్డీఓ శ్రీనివాస్‌రావు, డిఎస్పీ శేఖర్‌గౌడ్, తహసీల్దార్ తారాసింగ్,డిపిఓ మహేష్‌గౌడ్, సీఐలు రాంబాబు, రాజేందర్‌రెడ్డి,వివిద శాఖల అధికారులు ఉన్నారు.



స్ట్రాంగ్ రూమ్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్

# గొల్లకురుమల అభివృద్ధికి సీఎం కెసిఆర్ పెద్దపీట

**-మాట ఇస్తే తప్పని గొల్లకురుమలు**

**-ముఖ్యమంత్రి కేసిఆర్‌కు అండగా నిలబడాలి**

**-విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి**

**-పోతర్ల బాబయ్య ఫంక్షన్‌లో గొల్లకురుమల ఆత్మీయ మహాసభ**



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సబితారెడ్డి

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదారాబాద్, అక్టోబర్ 31(ప్రభాతవార్త) :** గొల్లకురుమల అభివృద్ధికి సీఎం కేసిఆర్ పెద్దపీట వేస్తున్నారని విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మహేశ్వరంలో గొల్లకురుమల ఆత్మీయ మహా సమ్మేళనం పోతర్ల బాబయ్య ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రి సబితాఇంద్రారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మంత్రి సబితారెడ్డికి గొల్లకురుమలు పెద్దఎత్తున్న స్వాగతం పలికి గజమాలతో సత్కరించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ... కులవృత్తుల అభివృద్ధికి వారికి అండగా ముఖ్యమంత్రి కేసిఆర్ అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారని పేర్కొన్నారు. హైదారాబాద్ మహానగరంలో ఎకరా 100కోట్ల ధర పలికే చోట ఆత్మగౌరవ భవనానికి స్థలం, రూ.5లక్షలు కేటాయించారని గుర్తుచేశారు. గొర్రెలు మేవుకోవడానికి స్థలం మంజూరు చేయాలనే అంశాన్ని ముఖ్యమంత్రి కేసిఆర్ దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. కేంద్రంలో అదికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఎన్నికలు వస్తే గ్యాస్ ధర తగ్గిస్తుందని, మళ్లీ అయిపోగానే గ్యాస్‌తో పాటు పెట్రోల్,డీజిల్ ధరలు కూడా పెంచుతారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మళ్లీ బీఆర్ఎస్ అదికారంలోకి రాగానే 400 గ్యాస్ సిలిండర్ అందిస్తామని, మహిళలకు 3వేలు ప్రతినెల అందిస్తామన్నారు. పంట పెట్టుబడి రైతులకు రైతుబంధు పథకం కింద రూ.10వేలు ఎకరాకు అందిస్తున్నట్లు మళ్లీ అదికారంలోకి వచ్చిన వెంటనే రూ.10వేల వరకు అందించబోతున్నట్లు తెలిపారు. రైతుభీమా రూ. 5లక్షలు లాగే, 93లక్షల రేషన్‌కార్డు దారులకు రూ.5లక్షలతో బీమాతో బ్రతుకుకు ధీమా కల్పిస్తామని హామీ ఇచ్చారు. తెల్లరేషన్ కార్డు దారులకు సన్నబియ్యం అందిస్తామని, సంక్షేమ ప్రభుత్వానికి అండగా నిలబడాలని కోరారు. నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటువేసి గెలిపించాలని తెలిపారు.



సమావేశంలో పాల్గొన్న గొల్లకురుమ యాదవులు, బీఆర్ఎస్ నాయకులు

**గొల్లకురుమ యాదవులు ఐక్యమత్యంగా ఉండాలి : జిల్లా పరిషత్ చైర్మన్ తీగల అనితారెడ్డి**

గొల్లకురుమ యాదవులు ఐక్యమత్యంగా ఉండాలని జిల్లా పరిషత్ చైర్మన్ తీగల అనితాహరినాథ్‌రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ పార్టీ గెలుపుకు కృషి చేయాలన్నారు. ముఖ్యమంత్రి కేసిఆర్ నాయకత్వంలో మహేశ్వరం నియోజకవర్గం సబితమ్మ చేపట్టిన కార్యక్రమాలు చరిత్రలో నిలిచిపోతాయన్నారు. సబితమ్మను మరోసారి గెలిపించి మరింత అభివృద్ధికి బాటలు వేసుకోవాలన్నారు. అనంతరం గొల్లకురుమల యాదవ కుల సంఘాల నాయకులు, ప్రతినిధులు మాట్లాడుతూ.. కులాల ఆత్మగౌరవ భవనాలకు స్థలాలు ఇవ్వటమే కాకుండా వాటి నిర్మాణాలకు నిధులు కేటాయించిన సబితమ్మకు రుణపడి ఉంటామని, మాట ఇస్తే తప్పబోమని, భారీ మెజార్టీతో గెలిపిస్తామని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో యువ నాయకులు కౌశిక్‌రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్‌లో రాష్ట్రీయ ఎక్తా దివస్ కార్యక్రమం



.మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో రాష్ట్రీయ ఏక్తా దివస్ సందర్భంగ డిఆర్ఓ హరిప్రియ అధికారులు,సిబ్బంది చేత ప్రతిజ్ఞ చేయించిన దృశ్యం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి అక్టోబరు 31, ప్రభాతవార్త**

మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో రాష్ట్రీయ ఏక్తా దివస్ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది చేత జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ ప్రతిజ్ఞ చేయించారు. మంగళవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో రాష్ట్రీయ ఏక్తా దివస్ కార్యక్రమం సందర్భంగ ప్రతిజ్ఞ, సమావేశం జరిగింది. ఈ సందర్బంగ డిఆర్ఓ హరిప్రియ మాట్లాడుతూ సర్దార్ వల్లబ్ బాయి పటేల్ దేశ ఐకమత్యంకు, సమగ్రతకు చేసిన కృషి మరువలేనిదని అన్నారు. దేశ సమగ్రత, ఐకమత్యం, భద్రత కోసం సర్దార్ వల్లబ్‌బాయి పటేల్ చేసిన కృషి అభినందనీయమన్నారు. ఈ విషయంలో ప్రతి ఒక్కరు ఆయను ఆదర్శంగ తీసుకోవాలని, దేశ భద్రతకు కృషి చేయాలన్నారు. దేశ ఐకమత్యం, సమగ్రతను,భద్రతను కాపాడటానికి అంకితభావంతో కృషి చేస్తామని తోటి వారందరితో ఈ భావనను పెంపొందించేందుకు శాయశక్తులా ప్రయత్నిస్తానని, సర్దార్ వల్లబ్‌బాయిపటేల్ దార్శనికతతో దేశానికి సమకూరిన అంతర్గత భద్రతను పటిష్టపరిచేందుకు తోడ్పాటును అందిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏఒ రాంమోహన్, ఆయా శాఖల అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆరుగురు మున్సిపల్ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీలో చేరిక

**-మంత్రి మల్లారెడ్డి విధానాలకు వ్యతిరేకంగా బీఆర్ఎస్‌కు గుడ్‌బై**



మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షులు వజ్రేశ్‌యాదవ్ సమక్షంలో కాంగ్రెస్‌పార్టీలో చేరిన ఘట్‌కేసర్ మున్సిపల్ కౌన్సిలర్లు సంగీత, నస్రీన్‌సుల్తానా, శశికళ, మల్లేశ్, నరేశ్, రవీందర్

**ఘట్‌కేసర్, అక్టోబర్ 31, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ ఆరుగుకు కౌన్సిలర్లు అధికారపార్టీకి గుడ్‌బై చెప్పి కాంగ్రెస్‌పార్టీలో చేరారు. ఘట్‌కేసర్ మున్సిపల్ కొండాపూర్ రోడ్డులోని టిఎస్ఆర్ ఫంక్షన్‌హాలులో జరిగిన కార్యక్రమంలో కౌన్సిలర్లు బొక్క సంగీత ప్రభాకర్‌రెడ్డి, నస్రీన్‌సుల్తానా, బర్ల శశికళ దేవేందర్, కడుపోల్ల మల్లేశ్, బత్తుల నరేశ్‌యాదవ్, కుతాడి రవీందర్‌లు కాంగ్రెస్‌పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్, మాజీ జడ్పీటీసీ నక్క ప్రభాకర్‌గౌడ్‌ల సమక్షంలో వారు కాంగ్రెస్‌పార్టీలో చేరారు. ఈసందర్భంగా వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వజ్రేశ్‌యాదవ్, మాజీ జడ్పీటీసీ ప్రభాకర్‌గౌడ్‌లు మాట్లాడుతూ మంత్రి మల్లారెడ్డి అనుసరిస్తున్న విధానాలను తప్పుబట్టారు. మంత్రి నియోజకవర్గంలో ప్రజాసమస్యలను పక్కన బెట్టి అక్రమ సంపాదన కోసం భూములు, స్థలాలు ఆక్రమించుకున్నారు. మంత్రి నిర్లక్ష్యంతో ఘట్‌కేసర్‌లో గత పది సంవత్సరాలుగా రైల్వేవంతెన నిర్మాణం పూర్తి కాలేదని, ఆయన డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయిస్తామని హామీ ఇచ్చి విస్మరించారని విమర్శించారు. నియోజకవర్గంలో ప్రజాప్రతినిధులు, నాయకులు మంత్రి పనితీరుపై అసంతృప్తితో ఉన్నారని గులాబిపార్టీకి గుడ్‌బై చెప్పి కాంగ్రెస్‌పార్టీలో చేరుతున్నారని పేర్కొన్నారు. మేడ్చల్ ఎమ్మెల్యేగా బీసీ వర్గానికి చెందిన వజ్రేశ్‌యాదవ్‌ను గెలిపించేందుకు అందరూ కలిసి కృషి చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ 6 గ్యారెంటీల పథకాలను ప్రజలకు వివరించి చేతి గుర్తుకు ఓటు వేసేలా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో మేడ్చల్‌బిబ్లాక్ అధ్యక్షులు వేముల మహేశ్‌గౌడ్, పీసీసీ మాజీ కార్యదర్శి కట్టా జనార్ధన్‌రెడ్డి, కార్పొరేటర్ తోటకూర అజయ్‌యాదవ్, డిపిసి మాజీ సభ్యులు ఎన్‌వై.భానుప్రకాశ్, మున్సిపల్ అధ్యక్షులు మామిండ్ల ముత్యాలుయాదవ్, ఆర్‌బిఎస్ సమన్వయకర్త కొంతం అంజిరెడ్డి, మాజీ సర్పంచ్ మెడబోయిన వెంకటేశ్, మాజీ ఎంపిటిసి కందుల కుమార్, మాజీ ఉపసర్పంచులు రాజబోయిన యాదగిరియాదవ్, చిల్కూరి మచ్చేందర్‌రెడ్డి, మైనారిటీసెల్ మేడ్చల్ కార్యదర్శి ఎం.ఎ.రహమాన్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధానకార్యదర్శి కొమ్మిడి శివప్రదీప్‌రెడ్డి, మున్సిపల్ అధ్యక్షులు బొక్క సంజీవరెడ్డి, మాజీ వార్డుసభ్యులు ఎండి.రహిముద్దిన్, బొక్క జంగారెడ్డి, నాయకులు నానావత్ సురేశ్‌నాయక్, కందకట్ల మాధవరెడ్డి, జియపల్లి బద్రి, వేముల గోవర్ధన్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి మహేందర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరికలు



మంత్రి మహేందర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ కార్యకర్తలు

**కొడంగల్,అక్టోబర్ 31ప్రభాతవార్త**

రాష్ట్ర సమాచార పౌరసంబంధాలు,గనుల శాఖమంత్రి పట్నం మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డిల సమక్షంలో పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు.మంగళవారం పట్టణంలోని మంజునాథ ఫంక్షన్ హాల్‌లో మండల పరిధిలోని చిట్లపల్లి గ్రామానికి చెందిన 60 మంది కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు.ఈ సందర్బంగా పార్టీలో చేరిన వారికి కండువాలతో వారు ఆహ్వానించారు.ఈ సందర్బంగా మంత్రి మాట్లాడుతు రానున్న ఎన్నికల్లో కొడంగల్‌లో ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు.కాంగ్రెస్ కార్యకర్తలు,నాయకులు నర్సిములు గౌడ్,అంజి,కృష్ణయ్య,ఎండీ.జావీద్,నవీన్‌కుమార్,శేఖర్,సాయప్ప,బిచ్చప్పలతో పాటు పలువురు బీఆర్ఎస్‌లో చేరారు.

## కాంగ్రెస్ నెత్తుటి రాజకీయాలు సాగవు

**-ఎమ్మెల్యే పైలట్ రోహిత్‌రెడ్డి**

**తాండూరు, అక్టోబరు 31, ప్రభాతవార్త:**

కాంగ్రెస్ నెత్తుటి రాజకీయాలు సాగవని తాండూరు ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి అన్నారు. దుబ్బాక బీఆర్ఎస్ అభ్యర్థిపై కత్తి దాడి హేయమన్నారు. మంగళవారం ఓ ప్రకటనలో ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో గెలువలేమని తేలిపోవడంతో కాంగ్రెస్ పార్టీ నెత్తుటి రాజకీయాలకు తెరలేపిందని విమర్శించారు. తమ పార్టీ దుబ్బాక అభ్యర్థి, ఎంపీ కొత్త ప్రభాకర్‌పై కాంగ్రెస్ నేత ఒకరు కత్తితో దాడి చేయడాన్ని రోహిత్‌రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఈ ఘనటలో తమ పార్టీ అభ్యర్థికి తృటిలో ప్రాణాపాయం తప్పిందన్నారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ప్రభాకర్‌రెడ్డి త్వరగా కోలుకోవాలని ప్రార్థించారు. ఎన్నికల్లో గెలిచేందుకు కాంగ్రెస్ పార్టీ దిగజారుడు రాజకీయాలకు పాల్పడటం సిగ్గుచేటన్నారు. ప్రత్యర్థి పార్టీ అభ్యర్థులను హత్య చేసి గెలవాలనుకోవడం దుర్మార్గమని అన్నారు. జరిగిన దాడిని టీపీసీసీ అద్యక్షులు రేవంత్‌రెడ్డి ఖండించకపోవడాన్ని తప్పుపట్టారు. తెలంగాణలో అశాంతి సృష్టించాలని కాంగ్రెస్ చేస్తున్న నెత్తుటి రాజకీయాలను ఎవరూ హర్షించరని ఎమ్మెల్యే అన్నారు.

## భారీగా గంజాయి పట్టివేత

**- 1.5కిలోల గంజాయి స్వాధీనం**

**- ముగ్గురు విద్యార్థులు రిమాండ్**



గంజాయి అక్రమ తరలింపులో పట్టుబడ్డ నిందితులు

**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 31, ప్రభాతవార్త:**

ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో భారీగా గంజాయి పట్టుబడింది. అక్రమంగా తరలిస్తున్న 1.5కిలోల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.ఎస్ఐ మైబెల్లి తెలిపిన కథనం ప్రకారం..సాగర్ రహదారిపై సిబ్బందితో కలిసి వాహనాలు తనిఖీలు నిర్వహిస్తుండగా ఒ యువకుడు ద్విచక్ర వాహనంపై పారిపోతుండగా అనుమానం వచ్చి అతన్ని అదుపులోకి తీసుకొని వాహనాన్ని తనఖీచేయగా 1.5కిలోల గంజాయి పట్టుబడిందని చెప్పారు .వాహనాన్ని సిజ్ చేశామన్నారు.అతన్ని విచారించగా ముగ్గురు ముఠాగా ఏర్పడి గంజాయిని అమ్ముతున్నట్లు తేలడంతో మిగితా ఇద్దరిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు.ముగ్గురు నిందితులు శ్రీ ఇందూ కళాశాలలో చదువ్తున్న ధనుష్, సిద్దార్థ కళాశాలలో చదువుతున్న వంశీ, గురునానక్ కళాశాలలో చదువుతున్న బాబీలను పోలీసులు అరెస్టు చెసి రిమాండ్ చేసారు.వీరందరు బిటెక్ ఫైనల్ ఇయర్ చదువున్నట్లు గుర్తించారు.ఈ తనిఖీల్లో హెడ్ కానిస్టేబుల్ పవన్, సిబ్బంది మోహన్ నాయక్, మోహన్ దాస్ తదితరులున్నారు.

## బీఆర్ఎస్ అభివృద్ధిని చూసి ఓటేయ్యండి: మంత్రి మల్లారెడ్డి

**-బీఆర్ఎస్‌లో భారీ ఎత్తున ఇతర పార్టీలకు చెందిన కార్యకర్తల చేరిక**



పోచారం మున్సిపల్ రాజీవ్ గృహకల్ప కాలనీలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి మల్లారెడ్డి

**ఘట్‌కేసర్ రూరల్, అక్టోబర్ 31, ప్రభాతవార్త:** బీఆర్ఎస్ ప్రభుత్వం గత పది సంవత్సరాలుగా చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి ఎన్నికల్లో ఆదరించాలని మంత్రి మల్లారెడ్డి అన్నారు. పోచారం మున్సిపల్ పరిధిలోని అన్నోజిగూడ, రాజీవ్ గృహకల్ప కాలనీలో మంగళవారం రాత్రి జరిగిన సమావేశంలో పలువురు ఇతర పార్టీలకు చెందిన దాదాపు వంద మంది కార్యకర్తలు మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. మున్సిపల్ చైర్మన్ బి. కొండల్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వాలకు, బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధిని చూసి ఓటు వేయాలని అన్నారు. గత యాభై ఏండ్లుగా అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రజలకు చేసిందేమి లేదని అన్నారు. అంతకు ముందు రాజీవ్ గృహకల్ప కాలనీలో నిర్వహించిన బైక్ ర్యాలీలో మంత్రి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బి. కొండల్ రెడ్డి, వైస్ చైర్మన్ నానావత్ రెడ్యానాయక్, బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు మందాడి సురేందర్ రెడ్డి, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంటు బాలేశ్, ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శేఖర్, కౌన్సిలర్లు ఎస్. సాయిరెడ్డి, మెట్టు బాల్‌రెడ్డి, బి. వెంకటేశ్ గౌడ్, ఆకిటి శైలజబాల్‌రెడ్డి, బైరు హేమ, నాయకులు సామల బుచ్చిరెడ్డి, నర్రీ కాశయ్య, బి. జగన్‌మోహన్ రెడ్డి, అబ్బవతి నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

**మున్సిపల్ చైర్మన్ ఆధ్వర్యంలో 80 మంది యువజన సంఘాల నాయకులు బీఆర్ఎస్‌లో చేరిక**

అన్నోజిగూడ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మున్సిపల్ పరిధిలోని ఆయా యువజన సంఘాలకు చెందిన 80 మంది నాయకులు చైర్మన్ బి. కొండల్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రెడ్యానాయక్, పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు ఎం. సురేందర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంటు బాలేశ్ కురుమ, ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శేఖర్ ముదిరాజ్, పలువురు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# షాద్‌నగర్ గడ్డ కాంగ్రెస్ అడ్డ

**- కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వీర్లపల్లి శంకర్**

**- నేడు షాద్‌నగర్‌కు రాహుల్ గాంధీ రాక**

**- ఘన స్వాగతం పలకడానికి కాంగ్రెస్ శ్రేణులు సిద్ధం**



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి తదితరులు

**షాద్‌నగర్, అక్టోంబర్ 31, (ప్రభాతవార్త) :**

షాద్‌నగర్ కాంగ్రెస్‌కు కంచుకోటగా నిలిచిందని, మళ్లీ పార్టీకి పూర్వవైభవం తీసుకురావడం ఖాయమని షాద్‌నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వీర్లపల్లి శంకర్ అన్నారు. మంగళవారం షాద్‌నగర్ పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే పార్టీ కార్యాలయంలో వీర్లపల్లి శంకర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ శ్యాంసుందర్‌రెడ్డి తదితరులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ... అధికార పార్టీ నియోజకవర్గంలో నియంతృత్వ పోకడలు పోతుందని, రాబోయే రోజుల్లో ఆ పార్టీ ఆగడాలను పూర్తిగా అరికట్టుతామని ఆయన అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఏఐసీసీ జాతీయ నాయకుడు రాహుల్ గాంధీ బుధవారం షాద్‌నగర్‌కు సాయంత్రం 6 గంటలకు విచ్చేయుచున్నారని ఆయనకు ఘన స్వాగతం పలకడానికి కాంగ్రెస్ శ్రేణులు సిద్దంగా ఉన్నారని ఆయన తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా రాహుల్ గాంధీ షాద్‌నగర్‌కు రావడం చాలా సంతోషంగా ఉందని, ఆయన రాకకోసం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు వేచిచూస్తున్నారని ఆయన అన్నారు. గత పది సంవత్సరాలుగా అధికార పార్టీ ఆగడాలను ప్రజలు భరించారని ఇకమీద వారికి ఆ బాధలు ఉండకుండా చేయడానికే కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టబోతుందని ఆయన ఆశభావం వ్యక్తం చేశారు. గ్రామీణ స్థాయిలో కాంగ్రెస్‌కు అపూర్వ స్పందన వస్తుందని ఆయన అన్నారు. ముఖ్యంగా మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ శ్యాంసుందర్‌రెడ్డి పార్టీలో చేరడంతో నియోజకవర్గ వ్యాప్తంగా కొత్త వెలుగు వచ్చిందన్నారు. రాహుల్ గాంధీ పర్యాటనను విజయవంతం చేయడానికి ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలని ఆయనకోరారు. బుధవారం సాయంత్రం 6 గంటలకు పట్టణంలోని కేశంపేట చౌరస్తా రోడ్డు మీదుగా మెయిన్ రోడ్డు మీదుగా పాత జాయతీ రహదారిలోని మహారాజా దాబా సమీపంలో ఏర్పాటు ప్రచారం నిర్వహించనున్నారని ఆయన తెలిపారు. నియోజకవర్గం నుంచి అధిక సంఖ్యలో ప్రజాప్రతినిధులు, అన్ని వర్గాల నాయకులు, మహిళలు పెద్ద ఎత్తున తరలి రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో సీనియర్ నాయకుడు బాబర్‌కాన్, కార్మిక నాయకుడు రఘు, జమృత్‌ఖాన్ తదితరులు ఉన్నారు.

## భారీగా నల్లబెల్లం పట్టివేత

**- కొహెడ,పటేల్‌గూడ కోల్డ్ స్టోరేజ్‌లపై ఎక్స్‌సైజ్ అధికారుల దాడులు**

**- అక్రమంగా నిల్వ ఉంచిన 30టన్నుల నల్ల బెల్లం స్వాధీనం**

**- విలువ రూ.1.20కోట్లుగా ఉంటుందని అధికారుల వెల్లడి**



దాడుల్లో పట్టుబడ్డ నల్లబెల్లాన్ని చూపిస్తున్న ఎక్స్ సైజ్ పోలీసులు

**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 31, ప్రభాతవార్త:**

తెలంగాణలో సాధారణ ఎన్నికల ప్రశాంతంగా సాగాలని ఎక్స్ సైజ్ అధికారులు అన్నిరకాలుగా దాడులు ముమ్మరం చేశారు.కొహెడ పటేల్‌గూడ కోల్డ్ స్టోరేజ్‌లపై ఎక్స్ సైజ్ అధికారుల దాడులు నిర్వహించి భారీగా నల్ల బెల్లం స్వాధీనం చేసుకున్నారు.ఎక్స్ సైజ్ కమీషనర్ జ్యోతి బుద్ద ప్రకాష్ ఐఎఎస్ ఆదేశాల మేరకు రాంగారెడ్డి జిల్లా ఎక్స్ సైజ్ డిప్యూటి కమీషనర్ డెవిడ్ రవి కాంత్,అసిస్టెంట్ కమీషనర్ చంద్రయ్యల నేతృత్వంలో ఐదు బృందాలుగా ఏర్పడి మంగళ్‌పల్లి పటేల్‌గూడ పరిధిలోని చేపూరి ఆగ్రో కోల్డ్ స్టోరేజ్,కొహెడా వద్దనున్న వైష్ణవి కోల్డ్ స్టోరేజ్‌లపై ఆకస్మిక దాడులు నిర్వహించారు. నిషేధిత సారా తయారీ చేయడానికి ఉపయోగించే 30టన్నుల నల్లబెల్లం స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ రూ.1.20కోట్లుగా ఉంటుందని చెప్పారు.విశ్వసనీయ సమాచారం మేరకు మంచాల మండలం చెన్నారెడ్డి గూడం సమీపంలో వాహనాలు తనిఖీలు నిర్వహిస్తుండగా కాట్రోత్ మోతీ అనే వ్యక్తి ద్విచక్ర వాహనంలో 10లీటర్ల నిషేధిత నాటు సారాను స్వాధీనం చేసుకున్నారు.అతన్ని అదుపులోకి తీసుకొని విచారించగా మంగళ్‌పల్లి పటేల్ గూడ పరిధిలోని చేపూరి ఆగ్రో కోల్డ్ స్టోరేజ్‌లో సారా తయారికి ఉపయోగించే నల్ల బెల్లం కొనుగోలు చేస్తున్నట్లు చెప్పారు.దీంతో ఐదు బృందాలుగా ఏర్పడి దాడులు నిర్వహించనట్లు పోలీసులు వివరించారు.ఈ దాడుల్లో సరూర్‌నగర్ జిల్లా ఎక్స్ సైజ్ సూపరిండెంట్ టి.రవీందర్ రావు,ఎస్టిఎఫ్ ఈఎస్ అరుణ్ కుమార్,సరూర్‌నగర్ ఏఈఎస్ హనుమంత్‌రావు,ఇబ్రహీంపట్నం ఎక్స్ సైజ్ శ్రీనివాస్ రెడ్డి,హయత్‌నగర్ సిఐ లక్ష్మణ్ గౌడ్, డిటిఎఫ్ సత్యనారాయణ, ఎస్ఐ యాదయ్య,వెంకన్న,హనుమంతు,విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నెత్తుటి రాజకీయాలు సాగవు : పాండు



కోట్‌పల్లి మండల కేంద్రంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న మండల సీనియర్ నాయకులు పతాంగె పాండు,

**కోట్‌పల్లి,అక్టోబరు 31, ప్రభాతవార్త;**
కాంగ్రెస్ పార్టీ నెత్తుటి రాజకీయాలు సాగవని దుబ్బాక అభ్యర్థి ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డిపై కాంగ్రెస్ నేత ఒకరు కత్తిదాడి హేయమైన చర్య అని బీఆర్ఎస్ పార్టీ మండల సీనియర్ నాయకులు పతాంగె పాండు దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండించారు.మంగళవారం నాడు కోట్‌పల్లి మండల కేంద్రంలో విలేకర్ల సమావేశం నిర్వహించి అయన మాట్లాడారు. ఎన్నికలల్లో గెలిచేందుకు కాంగ్రెస్ పార్టీ దిగజారుడు రాజకీయాలకు పాల్పడడం చాలా సిగ్గు చేట్టు అని అన్నారు. ప్రత్యర్థి పార్టీల అభ్యర్థులను హత్యచేసి ఎన్నికలలో గెలువాలని కాంగ్రెస్ పార్టీ అలోచన విధానం మానుకోవాలన్నారు.కాంగ్రెస్ పార్టీ నెత్తుటి రాజకీయాలను తెలంగాణ ప్రజలు హర్షించబోరని పేర్కోన్నారు, ఈకార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శివానందం, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ అమర్నథ్‌రావు, మత్స్య సహకార సంఘం అధ్యక్షులు రావిరాల అనంద్, మండల ప్రధాన కార్యదర్శి లాలప్ప,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు అనిల్‌దొర, నారాయణ, మండల కో అప్షన్ మెంబర్ హైమాద్,సోసైటి డెరెక్టర్ వీరేశం, సీనియర్ నాయకులు నక్కల బందయ్య, సదానందం, రవిగౌడ్, ఉప సర్పంచు రియాజ్, సమప్ప, మైనార్టీ నాయకుడు సయ్యద్ అన్వర్, మగ్బుల్, కావలి వెంకటేష్, గుజ్జరి నర్సిములు, బండి ప్రేమ్ పీటర్, తాహెర్, పార్టీ కార్యకర్తలు పాల్గోన్నారు,

## కాంగ్రెస్ గెలుపునకు కార్యకర్తలు కృషి చేయాలి
### -కాంగ్రెస్ అభ్యర్థి వజ్రేశ్



పోచారం మున్సిపల్ నారాపల్లికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు మాజీ వార్డు సభ్యుడు ఎస్. నర్సింహ కాంగ్రెస్ అభ్యర్థి వజ్రేశ్ యాదవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరిన దృశ్యం

**ఘట్‌కేసర్ రూరల్, అక్టోబర్ 31, ప్రభాతవార్త:**
కాంగ్రెస్ పార్టీ ఆరు పథకాల సంక్షేమ మ్యానిమేస్టోను కార్యకర్తలు ఇంటింటికీ తీసుకువెళ్లి పార్టీ అభ్యర్థి గెలుపు కొరకు కృషి చేయాలని మేడ్చల్ కాంగ్రెస్ అభ్యర్థి తోటకూర వజ్రేశ్ యాదవ్ కోరారు. పోచారం మున్సిపల్ నారపల్లికి చెందిన మాజీ పంచాయతీ వార్డు సభ్యుడు బీఆర్ఎస్ నాయకుడు ఎస్. నర్సింహ యాదవ్‌తో పాటు 50 మంది కార్యకర్తలు మంగళవారం కాంగ్రెస్‌లో చేరారు. మున్సిపల్ అధ్యక్షుడు సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఏర్ర మాధవిరాజు ఆధ్వర్యంలో దాదాపు 50 మంది బీఆర్ఎస్ కార్యకర్తలు ఎమ్మెల్యే అభ్యర్థి వజ్రేశ్ యాదవ్ సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ అభ్యర్థి మాట్లాడుతూ పార్టీ మ్యానిమేస్టోను ప్రజలకు ఇంటింటీకి తిరిగి ప్రచారం చేయాలని కోరారు. బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరిన ముఖ్యుల్లో మాజీ వార్డు సభ్యుడు ఎస్. నర్సింహతో పాటు పి. పరమేశ్ యాదవ్, సింహాద్రి, లింగారెడ్డి, మల్లేశ్ యాదవ్, విజయ్, శేఖర్, లక్ష్మణ చారి, రంగయ్య, ఎల్లేశ్‌లున్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు ఏర్ర రాజు, కొంతం శంకర్ రెడ్డి, ఎండీ. నవాబ్, ఎస్ డీ. ఇస్మాయిల్, గాంధారీ లక్ష్మీనారాయణ,శాంత కుమార్ పాల్గొన్నారు.

## అభివృద్ధి చేస్తున్న బిఆర్ఎస్‌ను గెలిపించాలి
### -చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య పిలుపు



కందవాడలో ప్రచారంలో బిఆర్ఎస్‌కు ఓటు వేయాలని అడుగుతున్న చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య

**చేవెళ్ల, అక్టోబరు 31, ప్రభాతవార్త**
అభివృద్ధి ద్యేయంగా పనిచేస్తున్న బిఆర్ఎస్‌ను గెలిపించాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య పిలుపునిచ్చారు. మంగళవారం చేవెళ్ల మండలం మల్లారెడ్డిగూడ, కందవాడ, కోటాల, నారాయణ్‌దాస్‌గూడ్ గ్రామాలల్లో ప్రచారం చేశారు.పెద్దఎత్తున గ్రామస్తులు, మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలికారు. ఈ సందర్బంగా చేవెళ్ల ఏమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ మాయ మాటలు చెప్పుకుంటూ వస్తున్న వారిని నమ్మోద్దన్నారు. అధికారంలో ఉండి అభివృద్ధి పనులు చేశామని,మళ్లీ అధికారంలోకి వస్తామని, మరింత అభివృద్ధి చేస్తామన్నారు. 50 ఏళ్లు అధికారంలో ఉండి ఏం చేశారని, అభివృద్ధి చేయనీకే చేతకాలేదన్నారు. ప్రజల కోసం పలు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వంకు దక్కిందన్నారు. అధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఎంపిపి మల్గారి విజయలక్ష్మీ, జడ్‌పిటిసి మర్పల్లి మాలతీ,వైస్ ఎంపిపి శివప్రసాద్, కందవాడ ఎంపిటిసి కావలి రవీందర్, మల్లారెడ్డి గూడ సర్పంచ్ మోహన్‌రెడ్డి,మండల పార్టీ అద్యక్షుడు ప్రభాకర్, మాజీ ఎంపిటిసి పెంటారెడ్డి, మర్పల్లి క్రిష్టారెడ్డి,మాసన్నగారి మాణిక్యరెడ్డి,మాదవరెడ్డి, శివశంకర్ తదితరులు పాల్గోన్నారు.

## ప్రజలు సి విజిల్ యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలి
### -జిల్లా కలెక్టర్ భారతిహోలికేరి

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదారాబాద్, అక్టోబర్ 31(ప్రభాతవార్త) :**
శాసన సభ ఎన్నికలు పారదర్శకంగా జరగడానికి ప్రజలు సి విజిల్‌ను యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ భారతి హోలికేరి అన్నారు. జిల్లాలో ఓటర్లను ప్రలోభాలు పెట్టినా, ఓటరును భయబ్రాంతులకు గురిచేసిన లేదా బలవంతంగా ప్రభావితం చేసిన సి విజిల్ యాప్ ద్వారా ఎవరైనా సరే సమాచారం ఇవ్వవచ్చని తెలిపారు. ఫిర్యాదు అందిన 100 నిమిషాల్లో సమస్యను పరిష్కరించడం జరుగుతుందన్నారు. అందుకే ఎలక్షన్ కమీషన్ ప్రజల చేతిలో సి విజిల్ అనే బ్రహ్మాస్త్రం పెట్టిందన్నారు. ఆండ్రాయిడ్ మోబైల్ ఉన్న ఎవరైనా సరే సి విజిల్ యాప్‌ను ప్లే స్టోర్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు. సమస్యను ఎప్పటికప్పుడు కెమెరా ఆప్ చేసుకొని ఫోటో లేదా వీడియో తీసి సమస్యను సంక్షిప్తంగా టైప్‌చేసి పంపించాల్సి ఉంటుందని తెలిపారు. సి విజిల్ ద్వారా చేసే ఫిర్యాదుదారుల పేర్లు గోప్యంగా ఉంచబడుతాయని వెల్లడించారు. ఎన్నిలకు సజావుగా పారదర్శకంగా జరగాలంటే ప్రజలు తమ కళ్లముందే కనిపిస్తున్న అన్యాయాన్ని వెంటనే సి విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయాలన్నారు. సి విజిల్ యాప్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎలక్షన్ కమిషన్ ఆప్ ఇండియా వారు దివ్యాంగుల కొరకై సాక్ష్యం అనే ఒక యాప్ తయారు చేయడం జరిగిందన్నారు.

# పాత రోడ్డుపైనే కొత్త బిటి వేస్తున్న కాంట్రాక్టర్

**-తలకొండపల్లిలో ఫోర్‌లైన్ రోడ్డు నిర్మిస్తున్న దుస్థితి**
**-చోద్యం చూస్తున్న అధికారులు...ఆందోళనలో ప్రయాణికులు**
**-నూతన రోడ్డు పేరిట రూ.6 కోట్ల అవినీతి**



**తలకొండపల్లి అక్టోబర్31,ప్రభాతవార్త :**
కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అభివృద్ధి పేరున ప్రజలకు సౌకర్యాలు కల్పించాలనే ఉద్దేశ్యంతో కోట్ల రూపాయలతో పనులు మంజూరు చేస్తున్నారు. ఆ పనులు పూర్తి నాణ్యతగా పూర్తి చేసి ప్రజలకు సౌకర్యాలు కల్పించాలనే దృడ సంకల్పంతో ఆయా శాఖలకు పెద్ద మొత్తన నిధులు మంజూరు చేస్తుంటారు.అదే కోవలో కల్వకుర్తి నియోజకవర్గం పరిధిలోని తలకొండపల్లి మండలం నుంచి ఆమనగల్లు వరకు గల వెళ్లే డబుల్ రోడ్డుని పూర్తిగా తిసివేసి ఫోర్ లైన్ రోడ్డు నిర్మించేందుకు భారీగా నిధులు మంజూరు చేశారు.షాద్‌నగర్ నుంచి ఆమనగల్లు వరకు గల డబుల్ రోడ్డును ప్రజల సౌకర్యం కోసం ఫోర్‌లైన్ రోడ్డు నిర్మించాలనే ఉద్దేశ్యంతో కేటాయించి 37 కోట్ల రూపాయలు మంజూరు చేశారు.ఈ నిధులతో పూర్తిస్థాయిలో రోడ్డు నిర్మించి ప్రజలకు నాణ్యమైన బిటి రోడ్డు నిర్మించాలని ప్రయాణికులకు సౌకర్యం కల్పించాలనే ఉద్దేశ్యంతో నిధులు మంజూరు చేశారు.టెండర్లు పిలిచారు. టెండర్లలో పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్ ఇదే అదనుగా భావించి కోట్ల రూపాయల అవినీతికి పాల్పడుతున్నట్లు పలువురు మండల ప్రజలు ఆరోపిస్తున్నారు.తలకొండపల్లి నుంచి ఆమనగల్లు వరకు గల 14 కి.మి దూరం గల డబుల్ రోడ్డును పూర్తిగా పాత రోడ్డును తోలగించి నాణ్యతంగా కొత్తగా రోడ్డు వేయాలని అధికారులు టెక్నికల్‌గా పర్మిషన్ ఇచ్చారు.అయినా కాంట్రాక్టర్ అధికారులు సూచనలు పట్టించుకోకుండా ఉన్న రోడ్డుపైనే బిటి రోడ్డును ప్రారంభించారు.తలకొండపల్లి మండల కేంద్రంలోని దేవకి గార్డెన్ ఫంక్షన్ హాలు సమిపంలో ఉన్న పాత రోడ్డు మీదనే కొత్తగా బిటి రోడ్డు వేస్తుండటంతో మంగళవారం వార్త దినపత్రికలో తలకొండపల్లి ,ఆమనగల్లు ఫోర్‌లైన్ రోడ్డులో అవినీతి పేరిట కథనం ప్రచురించిన సంఘటన పాఠకులకు విధితమే అయిన మంగళవారం మళ్లీ అదే రోడ్డుపైనే కొత్తగా బిటి రోడ్డు నిర్మిస్తున్నారు.
రాజుల సోమ్ము రాళ్లపాలైనట్లు ప్రభుత్వ ధనం వృధాగా పోతుందని ఎంతో ఆశించి కోన్ని సంవత్సరాల వరకు పనులు నాణ్యతగా ఉండాలని ఆశించిన మండల ప్రజల కళలు ఆదిలోనే అవిరి అవుతున్నట్లు పలువురు తెలిపాయజేస్తున్నారు.ఈ రోడ్డుపై ప్రతినిత్యం వందలాది ప్రైవేట్ ,ప్రభుత్వ వాహనాలు తిరుగతూ ఉంటాయని నాణ్యత లేని పాత రోడ్డుతో మళ్లి 1-2 సంత్సరాలకే మరమ్మత్తుకు నోచుకోవాల్సి వస్తున్నందున ఉన్నతాధికారులు దృష్టి పెట్టి తలకొండపల్లి ,ఆమనగల్లు 4 లైన్ రోడ్డును నాణ్యతగా నిర్మింప చేయాలని పలువురు కోరుతున్నారు.

# మహేశ్వరం నియోజకవర్గంలో బిజెపి జెండా ఎగురుతుంది



కందుకూరు మండల కేంద్రంలో బిజెపి కార్యకర్త సమేవేశంలో నాయకులు

**కందుకూరు, అక్టోబర్ 31, ప్రభాతవార్త:**
బిఆర్ఎస్ పాలనతో విసిగిపోయిన తెలంగాణ ప్రజలు బిజెపి వైపు చూస్తున్నారని జరుగబోయే ఎన్నికలలో మహేశ్వరం నియోజకవర్గంలో బిజెపి జెండాను ఎగురవేయాలని జిల్లా బిజెపి అధ్యక్షులు బొక్క నర్సింహ్మారెడ్డి కార్యకర్తలకు పిలుపు నిచ్చారు, ఎన్నికల ప్రచారంలో బాగంగా మంగళవారం కందుకూరు మండల కేంద్రంలోని టంకరిరాంరెడ్డి ఫంక్షన్ హల్‌లో నిర్వహించిన పార్టీ గ్రామ శాఖ ప్రతినిదులుబూత్ కమిటీలతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు, ఈ కార్యక్రమానికి మహేశ్వరం నియోజకవర్గం బిజెపిఅభ్యర్థి అందెల శ్రీరాములు తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్బంగా కార్యక్రర్తలను ఉద్దేశించి మాట్లాడుతు కార్యకర్తల ఉత్సాహం చూస్తుంటే మహేశ్వరం నియోజకవర్గంలో బిజెపి గెలుపు ఖాయమైపోయిందన్నారు, 50 సంవత్సరాలు కాంగ్రేస్ పార్టీకి అధికారం ఇచ్చారని 10 సంవత్సరాల కాలంపాటు బిఆర్ఎస్ పార్టీకి అవకాశం ఇచ్చారని నేడు బిజెపికి అవకాశం ఇస్తే దాని పలితాలు ఏవిదంగా ఉంటాయో చూడాలని ప్రజలకు సూచించారు. ఈ సందర్బంగా మహేశ్వరం నియోజకవర్గం బిజెపి అభ్యర్థి అందెల శ్రీరాములు మాట్లాడుతు అధికారం ఉన్నా లేకపోయినా ప్రజల వాడిగా నిలిచానని కరోనా సమయంలోను ప్రజల మద్యే ఉన్నానన్నారు. ఈ ప్రాంతం అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానని ప్రజల కు ఇచ్చిన మాటలను నిలుపుకుంటానని సూచించారు. నికార్షయిన కార్యకర్తల భలం బిజెపికి ఉన్నదని రాబోయే 30 రోజులు బిజెపి విజయానికి పనిచేయాని సూచిచారు.

**మీడియాపైన అక్కసు వెళ్లగక్కిన అందెల శ్రీరాములు**
ఎన్నికల ప్రచారంలో బాగంగా మంగళవారం కందుకూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన గ్రామ శాఖల, బూత్‌కమిటీల ప్రతినిదులతో ప్రత్యేక సమావేశంలో అయన మాట్లాడుతు మీడియాపైన దుమ్మెత్తి పోశారు. మీడియా పక్షపాతంగా వ్యవహరిస్తుందని మీడియాను నమ్ముకుని పనిచేయవద్దని మనకు సోషల్‌మీడియా ఉన్నదని మనచేతులలో స్మాట్‌ఫోన్ ఉన్నదని దాన్ని నమ్ముకుని ముందుకు సాగాలని అందెల శ్రీరాములు మీడియాపైన అక్కసు వెళ్లగక్కారు, ఈ కార్యక్రమంలో ఎంపిపి జ్యోతిపాండు, నాయకులు పాపయ్యాగౌడ్, లక్ష్మన్, దేవేందర్‌రెడ్డి, ఎగ్గిడి సత్తయ్య, జగదీశ్వర్‌రెడ్డి, పాండు, రాజేందర్‌రెడ్డి, సుదర్షన్‌రెడ్డి, జవహర్, మల్లారెడ్డి, నర్సింహ్మా, సుదాకర్‌రెడ్డి, బూమిరెడ్డి, బాలరాజ్, క్రిష్టాగౌడ్, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో పర్యటించిన టిపిసిసి ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేశ్‌యాదవ్

**-ప్రజలు మార్పును కోరుకుంటున్నారు..**
**-ఒక్క సారి కాంగ్రెస్ పార్టీకి మేడ్చల్ నుంచి అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తాం**
**-సీనియర్ కాంగ్రెస్ నాయకులను కలిసి బుజ్జగింపులు**



శామీర్‌పేటలో సీనియర్ కాంగ్రెస్ నాయకులను కలిసి మాట్లాడుతున్న టిపిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్,పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

**శామీర్‌పేట, అక్టోబరు 31, ప్రభాతవార్త**
ప్రజలు ప్రభుత్వ మార్పును కోరుకుంటున్నారని, ప్రజలు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని ఆదరిస్తున్నారని, పార్టీ నాయకులు కాంగ్రెస్ గెలుపు కోసం మరింత కృషి చేయాలని, మేడ్చల్ నుంచి ఒక్క సారి కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తానని టిపిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్ (జంగయ్యయాదవ్) కోరారు. వివిధ గ్రామాల్లో ఉన్న కాంగ్రెస్ సీనియర్ నాయకులను, అసంతృప్తిలో ఉన్న కాంగ్రెస్ నాయకులను,పలువురిని ఆయన కలిసి బుజ్జగింపులు జరిపి కాంగ్రెస్‌ను గెలిపించాలని ఆదరించాలని కోరారు. మంగళవారం శామీర్‌పేట మండలంలోని శామీర్‌పేట, బాబగూడ, పొన్నాల్, అలియాబాద్, లాల్‌గడిమలక్‌పేట్, మజీద్‌పూర్ గ్రామాలలో టిపిసిసి ఉపాధ్యక్షులు,కాంగ్రెస్ అభ్యర్థి తోటకూర వజ్రేశ్‌యాదవ్ పర్యటించి కాంగ్రెస్ నాయకులను,పలువురిని మర్యాదపూర్వకంగ కలిసి కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని, చేయూత నివ్వాలని, కాంగ్రెస్ గ్యారంటీ పథకాలను ప్రజల్లోకి తీసుకవెళ్లాలని ఆయన కోరారు. కాంగ్రెస్ ముఖ్య నాయకులతోనూ ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగ టిపిసిసి ఉపాధ్యక్షులు వజ్రేశ్‌యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో నిరంకుశపాలనకు చరమగీతం పాడాల్సిన అవసరం ఉందన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు అవకాశం ఇచ్చి ప్రజల జీవితాలు మార్చుకోవాలని కోరుతున్నట్లు తెలిపారు.మేడ్చల్ నుంచి ఒక్క సారి అవకాశం ఇస్తే నియోజకవర్గంను అభివృద్ధి చేసి చూపిస్తానని వజ్రేశ్‌యాదవ్ స్పష్టం చేశారు. గ్రామాలలో నాయకులను, కార్యకర్తలను కలిసి పార్టీని గెలిపించటానికి బిఆర్ఎస్ ప్రభుత్వ తీరును ఎండగట్టాలని ఆయన సూచించారు. ఇతర పార్టీలో ఉన్న నాయకులను, గతంలో కాంగ్రెస్‌లో పనిచేసి పార్టీ మారిన వారిని కూడ స్వయంగ ఇళ్లకు వెళ్లి కలిసి కాంగ్రెస్ పార్టీ గెలుపునకు ఆదరించాలని వజ్రేశ్‌యాదవ్ కాంగ్రెస్ నాయకులును కోరారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఐక్యతతో సమిష్టితో ఉండి మేడ్చల్‌లో కాంగ్రెస్ జెండా ఎగరడానికి కలిసి పనిచేస్తున్నారని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో శామీర్‌పేట మండల కాంగ్రెస్ అధ్యక్షులు వై.శంకర్‌గౌడ్, జిల్లా నాయకులు ఎం.మహేందర్‌యాదవ్, జి.బాల్‌రాజ్‌గౌడ్, టిపిసిసి మైనార్టీ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్, శామీర్‌పేట మండల కోఆప్షన్ సభ్యులు ఎండి ముజీబ్, కాంగ్రెస్ నాయకులు ఎం.అంజనేయులు, రాజు, రమేష్, కుమార్, బిక్షపతి, ఎం.సుధాకర్‌రెడ్డి, బి.ఈశ్వర్, బి.రాంరెడ్డి, టి.బిక్షపతి, ఎస్.ఆనంద్, అర్జున్ గౌడ్, వై.నాగేశ్వర్‌గౌడ్, జి.రమేశ్, రమేశ్, పలువురు ఆయా గ్రామాల కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైన విద్యార్థి
### -రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక మరో ఇద్దరు విద్యార్థులు



జాతీయ, రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైన విద్యార్థులను అభినందించిన ఆ స్కూల్ కరస్పాండెంట్ జి.హన్మంతరెడ్డి, స్కూల్ ప్రిన్సిపల్ బి.జంగారెడ్డి, తదితరులు

**శామీర్‌పేట, అక్టోబరు 31, ప్రభాతవార్త**
స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో జాతీయ,రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలలో పాల్గొనటానికి తూంకుంటలోని విజ్ఞాన్‌భారతి స్కూల్ విద్యార్థులు ముగ్గురు ఎంపికైనట్లు తూంకుంట విజ్ఞాన్ భారతి స్కూల్ కరస్పాండెంట్, జిల్లా ప్రైవేట్ స్కూల్స్ ఉపాధ్యక్షులు జి.హనుమంతరెడ్డి తెలిపారు. మంగళవారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీలోని విజ్ఞాన్ భారతి స్కూల్‌లో విద్యార్థులను అభినందించారు. అయితే అక్టోబరు 12నుంచి 15వ తేదీ వరకు జరిగిన రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలలో తూంకుంట విజ్ఞాన్‌భారతి స్కూల్ విద్యార్థి మజ్జి సాయికుమార్ (9వతరగతి) ఉత్తమ ప్రతిభను చాటి మహారాష్ట్రలో జరిగే జాతీయ స్థాయి ఖోఖో పోటీలకు రాష్ట్రం తరపున ఆ విద్యార్థి ఎంపికైనట్లు ఆయన వివరించారు. ఆ విద్యార్థి జాతీయ స్థాయి ఖోఖో పోటీలకు ఎంపిక కావటం ఇదీ రెండవసారి అని అన్నారు. అదే విధంగ అక్టోబరు 30వ తేదీన సరూర్‌నగర్ స్టేడియంలో జరిగిన ఖోఖో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వారు నిర్వహించిన జిల్లా స్థాయి పోటీలలో ఉత్తమ ప్రతిభను చాటి రంగారెడ్డి ఉమ్మడి జిల్లా జట్టులో స్థానం సంపాదించిన మజ్జి యుగేందర్ (6వతరగతి), బన్నీ (7వతరగతి) తమ ప్రతిభను చాటారని రాష్ట్ర స్థాయి పోటీలకు ఇద్దరు ఎదిగినందుకు ఆ విద్యార్థులను ఆ స్కూల్ కరస్పాండెంట్ జి.హనుమంతరెడ్డి, ప్రిన్సిపల్ బి.జంగారెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు ప్రశాంత్‌రెడ్డిలు జాతీయ, రాష్ట్ర స్థాయి క్రీడలకు ఎంపిక కావటం పట్ల వారు అభినందించి సన్మానించారు. అయితే ఈ స్కూల్‌కు చెందిన ఒకరు జాతీయ స్థాయికి, మరో ఇద్దరు రాష్ట్ర స్థాయికి ఎంపిక కావటం సంతోషంగ ఉందని, విద్యార్థులను చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించటానికి ప్రోత్సాహన్ని అందిస్తున్నామని స్కూల్ కరస్పాండెంట్ జి.హనుమంతరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లా కేంద్రంలో జాతీయ ఐక్యత దినోత్సవం

**సంగారెడ్డి టౌన్, అక్టోబరు 31,ప్రభాతవార్త:** స్వాతంత్ర సమరయోధులు సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని మంగళవారం జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలోని పోలీసు కార్యాలయంలో జాతీయ ఏక్తా దివస్‌ను జరుపుకున్నారు. ఈ సందర్బంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్ర పటానికి పూజా కార్యక్రమాలు నిర్వహించిన నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా జిల్లా ఎస్పి సిహెచ్ రూపేష్ చెన్నూరి పోలీసులతో ఏక్తా దివస్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్బంగా జిల్లా ఎస్పి మాట్లాడుతూ అక్టోబరు 31ని సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని రాష్ట్రీయ ఏక్తా దివస్‌గా జరుపుకుంటున్నామని గుర్తు చేశారు. నిజాం పాలనలో ఉన్న తెలంగాణ రాష్ట్రానికి సర్దార్ వల్లభాయ్ పటేల్ పోరాట పటిమతో 1948 సెప్టెంబరు 17న భారత దేశంలో విలీనం అయిందని గుర్తు చేశారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ అడుగుజాడల్లో నడవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు.

## రాక్షసపాలన అంతానికి కాంగ్రెస్‌ను గెలిపించాలి
### -కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి



మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి

**మహేశ్వరం, అక్టోబర్ 31(ప్రభాతవార్త) :**
రాక్షసపాలన అంతానికి కాంగ్రెస్‌ను గెలిపించాలని, ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మహేశ్వరం నియోజకవర్గం కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ...ఆదరించి మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యేగా తనకు అవకాశం కల్పిస్తే మహేశ్వరం నియోజకవర్గంలో, రాష్ట్రంలో రాక్షసపాలన అంతానికి చరమగీతం పాడుదామని అన్నారు. కాంగ్రెస్ అదికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేస్తామన్నారు. పేదలకు కాంగ్రెస్ పాలనలోనే న్యాయం జరుగుతుందన్నారు. కాంగ్రెస్‌పార్టీ బలోపేతానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. గత 10 సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్రాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం పాలించి అప్పులు కుప్పలుగా మార్చిందన్నారు.బీఆర్ఎస్, బిజెపి మాయమాటలను నమ్మొద్దని వివరించారు. మహేశ్వరం నియోజకవర్గంలో విజయభేరి మోగిస్తానని అయన ధీమా వ్యక్తం చేశారు.యువత, యువకులు ఎస్సి,ఎస్టి, బిసి, మైనార్టీలంతా బీఆర్ఎస్ పార్టీకి చురక పెట్టడానికి కదలి వస్తున్నారని, సేవకుడు కావాలా మోసపు నాయకురాలు కావాలో ప్రజలు నిర్ణయించారని అన్నారు. ఆదరించి ఓటెయ్యండి.. మహేశ్వరం నియోజకవర్గంను అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తానని స్పష్టం చేశారు. 30 రోజులు నాకోసం పనిచేయండి మీ కోసం ఐదేళ్లు కష్టపడుతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చల్లా నర్సింహరెడ్డి, జంగారెడ్డి,దేవభాస్కర్‌రెడ్డి, అమర్‌నాథ్‌రెడ్డి, కృష్ణనాయక్, కాకి ఈశ్వర్, సయ్యద్ బామ్, జానకిరాం, సులేమాన్, దశరథ్,భూపాల్‌రెడ్డి,హరికిషన్‌గౌడ్, మధుసూదన్, నాగారం మాజీ సర్పంచ్ దశరథ్,పోర్ల మాజీ సర్పంచ్ దామోదర్ రావు, ఆవుల యాదయ్య, పాండునాయక్, దశరథనాయక్, మాజీ మండల పరిషత్ అధ్యక్షులు పాండు నాయక్, హరికిషన్‌గౌడ్,ప్రవీణ్, ఆనంద్, నారాయణ,ఎస్.అనంత, మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ గెలుపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి
### -చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీంభరత్



కాంగ్రెస్ పార్టీలో ఎర్రోనికొటాల గ్రామానికి చేందిన సుమారు 80 మంది కాంగ్రెస్ పార్టీలోకి కండువాను కప్పి ఆహ్వానించిన చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పామేన బీంభరత్

**చేవెళ్ల, అక్టోంబరు 31, ప్రభాతవార్త**
చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ గెలుపుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పామేన బీంభరత్ సూచించారు. మంగళవారం చేవెళ్ల మండలం మల్లారెడ్డి గూడ అనుభంద గ్రామమైన ఎర్రోనికోటాల గ్రామానికి చేందిన సుమారు 80 మంది, రావులపల్లి ఉప సర్పంచ్ పట్లోళ్ల ప్రకాష్‌రెడ్డి, నాయకులు కావలి సత్యనారాయణ, పెంటయ్యగౌడ్, యాదయ్య, మధు, మల్లేష్, దుర్గేష్, చాకలి రాంచంద్రయ్య, బిజెపి నాయకులు పల్లే గోపాల్‌గౌడ్, రాందాస్‌గౌడ్, అరుణ్‌గౌడ్, వినయ్‌గౌడ్, శేఖర్‌గౌడ్, వివేక్‌గౌడ్, సాయిగణేష్‌లు ముడిమ్యాల సహకార సంఘం చైర్మన్ గోనే ప్రతాప్‌రెడ్డి అద్వర్యంలో చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పామేన బీంభరత్ సమక్ష్యంలో చేశారు.ఈ సందర్బంగా చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పామేన బీంభరత్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు.బిజెపి,బిఆర్ఎస్ పార్టీలను ప్రజలు నమ్మేస్థితిలో లేరన్నారు.దేశంలో, రాష్ట్రంలో అవినితి ప్రభుత్వాలను తరిమికోట్టాలన్నారు.కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీలను ప్రజల కోసం అమలు చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో కమిటి చైర్మన్ చింపుల సత్యనారాయణరెడ్డి, సహకార సంఘం చైర్మన్‌లు ప్రతాప్‌రెడ్డి, దేవర వెంకట్‌రెడ్డి, జిల్లా ఉపాద్యక్షుడు ఆగిరెడ్డి, పడాల రాములు, మండల మహిళ అద్యక్షురాలు దేవర సమతారెడ్డి,ప్రధాన కార్యదర్శి గోనే సరితాప్రతాప్‌రెడ్డి,చేవెళ్ల సర్పంచ్ బండారు శైలజ, పార్టీ అద్యక్షుడు వీరేందర్‌రెడ్డి, మండల ఓబిసి సెల్ అద్యక్షుడు సూర్యపేట శ్రీనివాస్, మండల ఎపార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ జూకన్నగారి శ్రీకాంత్‌రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ టెకులపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గోన్నారు.

## బిఆర్ఎస్ ప్రభుత్వం మైనార్టీలకు పెద్దపీట
### -బిఆర్ఎస్ మైనార్టీ విస్తృతస్థాయి సమావేశంలో కాలే యాదయ్య



**మొయినాబాద్, అక్టోబర్ 31, ప్రభాతవార్త :**
దేశంలో ఏ రాష్ట్రంలో ఏ ప్రభుత్వాలు చేయని విధంగా మైనార్టీలకు బిఆర్ఎస్ ప్రభుత్వం మైనార్టీ సంక్షేమానికి పెద్దపీట వేసిందని ఎమ్మెల్యే యాదయ్య పేర్కొన్నారు. మంగళవారం మొయినాబాద్ మండల పరిధిలోని అంజనిదేవి గార్డెన్‌లో బిఆర్ఎస్ మైనార్టీ విస్తృతస్థాయి సమావేశాన్ని నిర్వహించారు, ఈ కార్యాక్రమానికి ముఖ్యఅతిధిగా చేవెళ్ల అసెంబ్లి అభ్యర్థి కాల్యే యాదయ్య హాజరయ్యారు, ప్రతి ఒక్కరికి లబ్ధిచెందేలా, ఇంటి,ఇంటికి నల్లనీళ్ళు ఇచ్చారని, కళ్యాణలక్ష్మి, షాధి ముభారక్, 24 గంటల ఉచ్చిత కరెంట్, ఆసరా ఫించన్, రెతు భీమా పథకాలతో తెలంగాణ లో ఉన్న నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలకు కచ్చితంగా ప్రభుత్వ పథకాలు అందాయన్నారు, మండలంలోని పలువురు బిఆర్ఎస్ పార్టీలో చేరి ఆయన చేతుల మీదుగా కండువా వేసుకోని పార్టీ తీర్థం పుచ్చుకున్నారు, ఈ కార్యక్రమంలో జెడ్పిటీసి కాలే శ్రీకాంత్, ఎంపీపీ నక్షత్రం జేవంత్, రాష్ట్రనాయకులు, కోంపల్లి, అనంతరెడ్డి, శ్రీహరి యాదవ్, రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు మంజుల రవియాదవ్, మండల బిఆర్ఎస్ ఉపాధ్యక్షుడు గునుగూర్తి జేవంత్, సర్దానగర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ ఎండి. రహూఫ్, మాజి మార్కెట్ కమిటీ ఉపాధ్యాక్షులు దప్పురాజు, మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు, మండలంలోని బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్‌లు, కనకమామిడి శ్రీనివాస్ ముదిరాజ్, పెద్దమంగళారం సర్పంచ్ మాజి సర్పంచ్ రామక్రిష్ణ గౌడ్, బిఆర్ఎస్ నాయకులు, కార్యాకర్తలు, మైనార్టీ పెద్దలు, సురేష్ గౌడ్, పూసల పరమేష్ మండల బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు, కార్యాదర్శి ఆలూర్ రమేష్, తధితరులు పాల్గోన్నారు.

## విద్యారత్న జాతీయ అవార్డు గ్రహిత సయ్యద్ బాసిత్ పాషా సేవలు చిరస్మరణీయం
### -జిల్లా మైనార్టీ నాయకుడు ఎండి నయిమ్




అలూరు తక్షశిల హై స్కూల్ చైర్మన్ సయ్యద్ బాసిత్ పాషా బాబర్‌కు విద్యారత్న జాతీయ అవార్డు రావడంతో సన్మానించిన జిల్లా మైనార్టీ నాయకుడు ఎండి నయిమ్

**చేవెళ్ల, అక్టోంబరు 31, ప్రభాతవార్త**
విద్యారత్న జాతీయ అవార్డు గ్రహిత సయ్యద్ బాసిత్ పాషా సేవలు చిరస్మరణీయమని జిల్లా మైనార్టీ నాయకుడు నయిమ్ అన్నారు. విద్యాభివృద్ధికి కృషి చేసిన అలూరు తక్షశిల హై స్కూల్ చైర్మన్ సయ్యద్ బాసిత్ పాషా బాబర్‌కు విద్యారత్న జాతీయ అవార్డు రావడంతో మంగళవారం అలూరు గ్రామ స్టేజి సమీపంలోని వీఎన్ గ్రీన్ ఫామ్‌హౌజ్‌లో కరడి వెంకటేష్, ఎండి నయిమ్‌లు ఘనంగా సన్మానించారు.ఈ సందర్బంగా జిల్లా మైనార్టీ నాయకుడు ఎండి నయిమ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేద ప్రజలకు విద్యను అందించారన్నారు. ప్రతి విద్యార్ధి విద్యను అభ్యసించాలని పేదలకు తక్కువ ఫీజులతో విద్యాబుద్దులు అందించిన ఘనత అయనకే దక్కిందన్నారు. గత 20 సంవత్సరాలుగా అలూరు గ్రామంలో పాఠశాలను ఏర్పాటు చేసి విద్యను అందించారని, పాఠశాలలో చదివిన చాలా మంతి ప్రభుత్వ ఉద్యోగాల్లో స్దిరపడ్డారన్నారు. అలూరులో యువకులు ఎక్కువగా పోలీస్ శాఖలో ఉద్యోగాలు సంపాదించేందుకు అలూరు తక్షశిల హై స్కూల్ చైర్మన్ సయ్యద్ బాసిత్ పాషా బాబర్ కృషి వివరించలేమన్నారు.డబ్బులు సంపాద కొసం పాఠశాలను ఏర్పాటు చేయలేదని, విద్యాను దానం చేసేందుకు ఏర్పాటు చేసిన పాఠశాలకు తమ వంత సహకారం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలూరు సర్పంచ్ విజయలక్ష్మి నర్సింలు, ఎంపిటిసిలు నరేందర్‌చారి, యాదమ్మ పోచయ్య, మైనార్టీ నాయకుడు ఎండి ఆలీ, మంగలి నర్సింలు, మునీర్ ఖాన్, తాజోద్దీన్, శీను, బాబా, రామ చంద్రయ్య, హబిబ్ ఖాన్, యూసుప్ తదితరులు పాల్గోన్నారు.

## ఇందిరాగాంధీ అందించిన సేవలు చిరస్మరణీయం

**ఘట్‌కేసర్, అక్టోబర్ 31, ప్రభాతవార్త:**
ఘట్‌కేసర్‌లో మంగళవారం మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ 39వ వర్ధంతిని నిర్వహించారు. అంబేద్కర్ చౌరస్తాలో మున్సిపల్ అధ్యక్షులు మామిండ్ల ముత్యాలుయాదవ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్‌పార్టీ నాయకులు స్వర్గీయ ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాళ వేసి నివాళులు అర్పించారు. ఇందిరాగాంధీ దేశంలో పేదరిక నిర్మూలనకు పలు పథకాలను అమలు చేశారని, పంచవర్షప్రణాళికలు, 20 సూత్రాల పథకం, గరిబీహటావో అనే నినాదంతో భూమిలేని పేదలకు భూములు పంపిణీ చేశారని కొనియాడారు. ఈకార్యక్రమంలో పీసీసీ మాజీ కార్యదర్శి కట్టా జనార్ధన్‌రెడ్డి, డీసీసీ కార్యదర్శి ఉల్లి అంజనేయులు, మాజీ ఉపసర్పంచ్ చిల్కూరి మచ్చేందర్‌రెడ్డి, డీపీసీ మాజీ సభ్యులు ఎన్‌వై.భానుప్రకాష్, మైనారిటీసెల్ జిల్లా కార్యదర్శి ఎం.ఎ.రహమాన్, ఫారూఖ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొక్క 2 సంజీవరెడ్డి, నాయకులు బొక్క సత్తిరెడ్డి, నర్సింగ్‌రావు, సురేశ్‌గౌడ్, సుధాకర్‌రెడ్డి, మధు, శ్రీను, మణికంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శాంతియుత వాతావరణంలో ఎన్నికలు జరగాలి

**-ఎన్నికల బూతులను పరిశీలించిన సర్కిల్ ఇన్స్‌పెక్టర్**



నందిగామలో ప్రాథమిక పాఠశాలలో నిర్వహించే పోలింగ్ స్టేషన్‌ను పరిశీలిస్తున్న సర్కిల్ ఇన్స్ పెక్టర్

**నందిగామ అక్టోబర్31,ప్రభాతవార్త :**
రాబోయే ఎన్నికలను శాంతియుతంగా జరపడం కోసం ఆయా పార్టీలతో పాటు గ్రామాల ప్రజలు సహకరించాలని నందిగామ సర్కిల్ ఇన్స్ పెక్టర్ సురేష్ అన్నారు.మంగళవారం మండల కేంద్రంలో ఉన్న హైస్కూల్‌లో పోలింగ్ స్టేషన్ల బూతులను పరిశీలించి మౌలిక వసతులపై ఆరా తీశారు.మండలంలో 27 బూతులున్నట్లు వాటిలో అన్ని వసతులను కల్పిస్తున్నట్లు చెప్పారు.ప్రజాస్వామ్యబద్ధంగా నిర్వహించే ఎన్నికలను సామరస్యంగా జరుపుకునేందుకు ప్రతి ఒక్కరి సహకారం అవసరమని ఎలాంటి వ్యక్తిగత కక్షలు రాజకీయ గొడవలకు దిగకుండా ప్రశాంతంగా స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయాధికారి గోపాల్ నాయక్,ప్రధానోపాధ్యాయుడు రత్నయ్య,తదితరులు ఉన్నారు.

## బిజెపిలో భారీ చేరికలు



**తలకొండపల్లి అక్టోబర్31,ప్రభాతవార్త :**
మా మొదటి ఓటు బిజెపి పార్టీకే అని తలకొండపల్లి మండల పరిధిలోని ఖానాపూర్ గ్రామపంచాయతీ కర్కాస్ తండా,పాతకోట ,గౌరీపల్లి ,గౌర్విపల్లి తండా,బలుసుల పల్లి తనరడా,ఆర్లకుంట తండా మొత్తం 200మంది ఓటర్లు ,యువతరం బిజెపి పార్టీలో మాజీ జాతీయ బిసి కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి సమక్షంలో చేరారు.ఈ సందర్భంగా ఆచారి మాట్లాడుతూ....అభివృద్ధి ధ్యేయంగా పనిచేసే నాయకుడిని కమలం గుర్తుకు ఓటు వేసి గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్ సామ బ్రదర్స్ తిరుమలరెడ్డి,మల్లారెడ్డి,మాజీ ఆమనగల్లు జడ్పిటిసి కండె హరిప్రసాద్,బిజెవైఎం రాష్ట్ర అదనపు కార్యదర్శి నీలకంఠం పాండు ,జిల్లా కార్యదర్శి శానమోని పాండు,ఎంపిటిసి రాజు,ఆమనగల్లు మున్సిపాలిటీ చైర్మన్ రాంపాల్ నాయక్,వైస్ చైర్మన్ దుర్గయ్య,ఎంపిటిసి హేమారాజు శ్రీశైలం,మండల అధ్యక్షుడు రవి, శ్యానమోని పాండు,కుమార్,మహేష్,బిజెపి నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## చేవెళ్ల గడ్డపై బిజెపి జెండా ఎగురవేస్తాం

**-చేవెళ్ల నియోజకవర్గం బిజెపి అభ్యర్థి కేఎస్ రత్నం**



**శంకర్‌పల్లి అక్టోబర్31,ప్రభాతవార్త :**
చేవెళ్ల గడ్డపై బిజెపి జెండాను ఎగురవేస్తామని చేవెళ్ల నియోజకవర్గం బిజెపి అభ్యర్థి కెఎస్ రత్నం దీమా వ్యక్తం చేశారు.శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని మనీ గార్డెన్స్‌లో మంగళవారం బిజెపి బూత్ కమిటీ సమ్మేళనం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ....రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ అరాచకాలు అధికమయ్యాయని తెలిపారు.రాష్ట్రంలో కెసిఆర్ కులుంబ పాలన కొనసాగిస్తుంటే చేవెళ్ల నియోజకవర్గంలో ఎమ్మెల్యే కాలే యాదయ్య కుటుంబ పాలన కొనసాగిస్తున్నారని అన్నారు.ఓటర్లు ఈసారి బిజెపికి ఓటు వేసి తనను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.అనంతరం చేవెళ్ల నియోజకవర్గం బిజెపి ఇన్‌చార్జీ వీటల్ మాట్లాడుతూ....బూత్ కార్యకర్తలు గ్రామాలలో ఇంటింటికి తిరిగి కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరించి అధిక ఓట్లు రాబట్టడానికి కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి అధికార ప్రతినిధి తొండ రవి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంజర్ల ప్రకాష్ ,రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ప్రభాకర్ రెడినడ,చేవెళ్ల బిజెపి కన్వీనర్ ప్రతాప్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల రాజకుమార్,మండల మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షుడు బసగాళ్ల రాములు గౌడ్,బీర్ల సురేష్,శంకర్‌పల్లి ఏఎంసి మాజీ చైర్మన్ దేవుని పరమేశ్వర్ రెడ్డి,మాజీ ఎంపిపి బీర్ల నరసింహ, మహాలింగాపురం గ్రామ మాజీ సర్పంచ్ బొజిరెడ్డి,మిర్జాగూడ మాజీ సర్పంచ్ సంజీవ,మండల బిజెపి ఉపాధ్యక్షుడు రాజేందర్ సింగ్, నాయకులు,బొడ్డు శ్రీనివాస్ రెడ్డి,భయానంద్,కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అధికారంలోకి వస్తే 6గ్యారంటీలు అమలు చేస్తాం

**షాబాద్, అక్టోబర్ 31, ప్రభాతవార్త :**
కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఆరు గ్యారంటిలను పకడ్బందీగా అమలు చేస్తామని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఎలుగంటి మధుసూదన్‌రెడ్డి, టీపీసీసీ కార్యదర్శి పీసరి సురేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం షాబాద్‌లో పార్టీ కార్యాలయంలో కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. మంగళవారం షాబాద్‌లో పార్టీ కార్యాలయంలో కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... గత ఎన్నికల సమయంలో బీఆర్ఎస్ పార్టీ పేదలందరికి డబుల్ బెడ్‌రూం ఇండ్లు, మూడెకరాల భూమి ఇస్తామని హామీ ఇచ్చి నెరవేర్చలేదన్నారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడప్పుడు మిగులు బడ్జెట్‌తో ఉన్న తెలంగాణను అప్పులు తెలంగాణగా మార్చిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. ఉచిత విద్యుత్ కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్ర ంలో అమలైందన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, ఉచిత విద్యుత్, రాజీవ్ ఆరోగ్యశ్రీ, ఫీజు రియింబర్స్‌మెంట్, 108 వంటి పథకాలను విజయవంతంగా అమలు చేసిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఆరు గ్యారంటిలను పకడ్బందీగా అమలు చేస్తామన్నారు. బుధవారం మండలంలో పార్టీ ప్రచారంలో ఎమ్మెల్యే అభ్యర్థి పామెన భీంభరత్ పాల్గొంటున్నట్లు తెలిపారు. మండలంలోని మన్మర్రి,బోడంపహాడ్, అప్పారెడ్డిగూడ, లింగారెడ్డిగూడ, అంతారం, కుర్వగూడ, సర్దార్‌నగర్, కక్కులూర్, కేసారం గ్రామాల్లో పాల్గొంటారన్నారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కావలి చంద్రశేఖర్, సీనియర్ నాయకులు తమ్మలి రవీందర్, అక్తర్ పాష, పెంటయ్య, యాదయ్య, నాయకులు రవి, శ్రీను, చెన్నయ్య, శేఖర్, శ్రీనివాస్, ఆశోక్, వెంకటయ్య తదితరులు ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి

# కాంగ్రెస్ జన ప్రభంజనం

**-ఉప్పెనలా కదిలిన కాంగ్రెస్ శ్రేణులు**

**-కాంగ్రెస్ అభ్యర్థి వీర్లపల్లికి జననీరాజనం**

**నందిగామ అక్టోబర్31,ప్రభాతవార్త :**
ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వీర్లపల్లి శంకర్‌కు నందిగామ మండలం మేకగూడ సంఘిగూడ,ధర్మా తండా,కొలుల్‌భావి తండా ప్రజలు జన నీరాజనాలు పలికారు.సోమవారం సాయంత్రం ఎన్నికల ప్రచారంలో భాగంగా మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి,మాజీ జడ్పిటిసి సభ్యుడు మామిడి శ్యాంసుందర్ రెడ్డిలతో పాటు కాంగ్రెస్ అగ్రశ్రేణినేతలు మేకగూడకు వచ్చారు.కాంగ్రెస్ సీనియర్ నేత ,మేకగూడ సర్పంచ్ పాండురంగారెడ్డి,కాంగ్రెస్ గిరిజన నేత సూక్యానాయక్ ఆధ్వర్యంలో మహిళలు మంగళహారతులిచ్చి విజయ తిలకం దిద్ది స్వాగతం పలికారు.ఎన్నికల ప్రచారంలో వేలాదిగా అభిమానులు,కాంగ్రెస్ శ్రేణులు ఉప్పెనలా కదిలివచ్చారు.ఎటు చూసిన కను చూపుమేర కాంగ్రెస్ సమూహాం అగుపించింది. డప్పు చప్పుల్ల మధ్య అభిమానులు టపాకాయలు కాల్చి విజయోత్సవ సంబరాలను తలపించేలా ఆనందంతో ఉత్సాహంగా ఎంజాయ్ చేశారు.కాంగ్రెస్ అభ్యర్థి వీర్లపల్లి శంకర్ అగుపించిన ప్రతి ఒక్కరిని అప్యాయంగా పలకరించి వారి ఆశీర్వాదం తీసుకున్నారు.నేను మీ ఇంటి బిడ్డను నిండు మనసుతో ఆశీర్వదించి గెలిపించాలని వేడుకున్నారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి,మాజీ ఎంపిటిసి సభ్యుడు మామిడి శ్యాంసుందర్ రెడ్డిలు మాట్లాడుతూ....రాష్ట్రంలో దొంగల పాలన నడుస్తుందని,ఆపాలనను అంతం చేస్తేనే కాంగ్రెస్ పాలన అధికారంలోకి



మేకగూడలో ఎన్నికల ప్రచారంలో మంగళహారతులతో స్వాగతిస్తున్న మహిళలు

వస్తుందని,ప్రజలు సుభిక్షంగా ఉంటారన్నారు.ఈ ప్రచారంలో దామోదర్ రెడ్డి, విఘ్నేశ్వర్ రెడ్డి,ప్రతాప్ రెడ్డి,కాంగ్రెస్ సీనియర్ నేతలు జిల్లెల రాంరెడ్డి,కొమ్ము కృష్ణ,దేపల్లే కుమార్ గౌడ్,చంద్రపాల్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు జంగ నర్సింలు,హరినాథ్ రెడ్డి,ఆకుల జ్ఞానేశ్వర్,పాత్లవత్ శ్రీను నాయక్,నాగేందర్,జింకల జంగయ్య,మంకాల శ్రీశైలం,పసుల బుచ్చయ్య,పిట్టెల రాములు,ఉన్నారు.

## అన్ని వర్గాల అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న మహోన్నతుడు కెసిఆర్

**-రాష్ట్ర మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్, కడ్తాల్ జడ్పీటిసి జర్పుల దశరథ్‌నాయక్**



సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర మిషన్ భగీరథ వైస్ ఛైర్మన్ ఉప్పల వెంకటేష్

**కడ్తాల్,అక్టోబరు 31 ప్రభాతవార్త :**
అన్ని వర్గాల అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న కెసిఆర్ నేతృత్వంలోని బిఆర్ఎస్ పార్టీ కల్వకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి గుర్క జైపాల్ యాదవ్‌ని మరోసారి గెలిపించాలని తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్, కడ్తాల్ జడ్పీటిసి జర్పుల దశరథ్ నాయక్ అన్నారు. కడ్తాల్ మండల పరిధిలోని రవిచేడ్ గ్రామంలో ఇంటింటి ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్, జడ్పీటిసి దశరథ్‌నాయక్ పెద్ద ఎత్తున నిర్వహించిన ఇంటింటి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభల్లో ఉప్పల వెంకటేష్ మాట్లాడుతూ రైతుబంధుతో పాటు బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయని గుర్తు చేశారు. సాగు, త్రాగునీరు, వ్యవసాయ రంగానికి సైతం 24 గంటలు కరెంటు అందిస్తున్న కెసిఆర్ ప్రభుత్వాన్ని మరోసారి అధికారంలోకి తీసుకొచ్చేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, అమలు చేయలేని హామీలతో ఓట్లు అడిగేందుకు వస్తున్న బిజెపి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను, నాయకులను నిలదీయాలని ఉప్పల వెంకటేష్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి బావండ్ల పల్లి ఆనంద్, రైతు సమన్వయ అధ్యక్షులు జోగు వీరయ్య, రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు గుడురు లక్ష్మినరసింహారెడ్డి, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు జస్లావత్ గోపాల్‌నాయక్, జిల్లా రైతు సభ్యులు బాచిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిటిసి సభ్యుడు బొప్పిడి గోపాల్, మంజుల, చంద్రమౌళి, నాయకులు బాలకృష్ణ, లక్పతినాయక్, సుదర్శన్‌రెడ్డి, రవిందర్‌రెడ్డి, రంగయ్య, వసంత, బీరప్ప, యాదగిరి, సాయికుమార్, ఇర్షద్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌కు బిగ్ షాక్...

**-ఆమనగల్లుకు చెందిన కీలక నేతలు కాంగ్రెస్‌లోకి**

**ఆమనగల్లు, అక్టోబర్31, ప్రభాతవార్త:**
కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్లు బీఆర్ఎస్ పార్టీకి షాక్ తగిలింది. పార్టీకి చెందిన కీలక ముఖ్య నాయకులు, కార్యకర్తలు ఆపార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. గ్రంథాలయ సంస్థ మాజీ డైరెక్టర్ వస్పుల జంగయ్య, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ గుర్రం కేశవులు, పట్టణ మాజీ అధ్యక్షుడు అప్పం శ్రీను, ఆమనగల్లు వర్తక సంఘం అధ్యక్షుడు కండె పాండురంగయ్య, ఎస్సీ సెల్ నాయకుడు జంతుక యాదయ్య, గోల్డు రాము, ఖాదర్‌ఖాద్రితోపాటు పదుల సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రతినిధులు బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. హైదరాబాద్ నగరంలో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి సమక్షంలో వారు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈసంధర్భంగా రేవంత్‌రెడ్డి కొత్తగా పార్టీలో చేరుతున్న వారికి కండువాలు కప్పి పార్టీలోకి స్వాగతించారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో అయోధ్య, ఎంగలి రమేశ్, పరమేశ్, రామాచారి, మేడిగడ్డకు చెందిన నాయక్ రవిందర్‌నాయక్, పాండునాయక్, బికుమాండ్ల రమేశ్ తదితరులు ఉన్నారు.

**టీడీపీ శ్రేణులు కాంగ్రెస్ వైపు చూపు...**
కల్వకుర్తి నియోజకవర్గానికి చెందిన పలు మండలాల టీడీపీ శ్రేణులు కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు ఆసక్తి కనబరుస్తున్నట్లు తెలుస్తుంది. ఆమనగల్లు, ముద్విన్, ఎక్వాయిపల్లి, కడ్తాల, ఎల్లికట్ట, వెల్దండ ప్రాంతాలకు చెందిన పలువురు టీడీపీ



కాంగ్రెస్ పార్టీలో చేరిన ఆమనగల్లుకు చెందిన బీఆర్ఎస్ నేతలు

సీనియర్ నాయకులు, కార్యకర్తలు రెండుమూడు రోజులలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకునేందుకు సిద్ధం అవుతున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో టీడీపీ పార్టీ పోటీకి దూరం ఉంటుందనే సంకేతాలు రావడంతో వారు కాంగ్రెస్‌పార్టీలోకి వెళ్ళేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నట్లు తెలుస్తుంది. దశాబ్దాల తరబడి వీరంతా టీడీపీ పార్టీలో పనిచేస్తూ తెలంగాణ రాష్ట్రంలో టీడీపీ ఉనికి ప్రశ్నార్థకంగా మారినా వీరంతా ఆపార్టీని వీడకుండా ఆత్మవిశ్వాసంతో పనిచేస్తున్నట్లు పేరొందారు.

## అభివృద్ధిని చూసి ఓటు వేయండి : బిఆర్ఎస్

**కందుకూరు, అక్టోబర్ 31, ప్రభాతవార్త:**
ప్రజా సంక్షేమనాకి పెద్దపీట వేసిన కేసిఆర్ ప్రభుత్వాన్ని మరోసారి గెలిపించడానికి ప్రజలు సిద్దంగా ఉన్నారని కందుకూరు జెడ్పిటిసి బొక్క జంగారెడ్డి పేర్కోన్నారు. జరుగబోయే సార్వత్రిక ఎన్నికలను పురస్కరించుకుని మహేశ్వరం నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి సబితాఇంద్రారెడ్డి గెలుపు కోసం మంగళవారం మండల పరిది లోని సరస్వతిగూడ గ్రామంలో పిఏసిఎస్ వైస్ ప్రసిడెంట్ జి విజయేందర్‌రెడ్డి తో కలిసి ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఎన్నికల ప్రచారంలో బాగంగా బిఆర్ఎస్ పార్టీ మండలంలో ప్రాంతాల వారిగా నియమించబడిన ఇన్‌చార్జీలు వారికి కేటాయించిన గ్రామాలలో ప్రజల గడప గడపకు వెల్లి సబితామ్మ గెలవాలంటే కారుగుర్తుకు ఓటు వేయాలని ప్రచారం చేస్తున్నారు. ఆయా కార్యక్రమాలలో మండల బిఆర్ఎస్ అధ్యక్షులు జయేందర్, మహేశ్వరం మార్కెట్‌కమిటీ చేర్మెన్ ఎస్ సురేందర్‌రెడ్డి, పిఏసిఎస్ చేర్మెన్ డి చంద్రశేఖర్, నాయకులు అమరేందర్‌రెడ్డి, అంజయ్యగౌడ్, గణేష్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, పాండు, దామోదర్, సాయిలు, నర్సింహ్మా, కాకిరాములు, యాదయ్య, దేవేందర్, సామయ్య, మహేందరెడ్డి, అయా గ్రామాలల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, పెద్దసంఖ్యలో పాల్గోని బిఆర్ఎస్ కు ఓటువేయాలని ప్రచారం నిర్వహించారు.

## కాంగ్రెస్ పార్టీ ద్వారానే ప్రజలకు సుపరిపాలన సాధ్యం : కెఎల్ఆర్



కందుకూరు మండల కేంద్రంలో జరిగిన కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచార సభలో మాట్లాడుతున్న కెఎల్ఆర్

**కందుకూరు, అక్టోబర్ 31, ప్రభాతవార్త:**
ప్రజా వ్యతిరేక విదానాలను అవలంబిస్తు ప్రజలను మోసం చేస్తున్న మోసగాళ్లకు మల్లీ ఒటువేసి మోసపోవద్దని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి కిచ్చన్నగాని లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం కందుకూరు మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు క్రిష్ణానాయక్ ఆద్వర్యంలో జరిగిని ఎన్నికల ప్రచారసభలో పాల్గొని మాట్లాడారు. మోసగాల్లకు మొసగాడు ముఖ్య మంత్రి కేసిఆర్ అన్నారు. సాదించుకున్న తెలంగాణలో తొలి ముఖ్య మంత్రిని దళితున్ని చూడాలని మాటిచ్చిన కేసిఆర్ దళితున్ని సిఎం చేయకుండా తానే ముఖ్యమంత్రి గా ఉంటు ప్రజలను మోసం చేశారన్నారు. జరుగబోయే ఎన్నికలలో కాంగ్రెస్ తెలంగాణలో అధికారంలోకి రాబోతుందని ప్రజల నమ్మకాన్ని వమ్ముచేయకుండా సేవలు చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజల అకాంక్షలకు అనుగునంగా కాంగ్రేస్ పార్టీ తెలంగాణ ఇస్తే అధికారం చేపట్టిన కెసిఆర్ తమకుటుంబానికి మెలుచేసే విదంగా అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని అమరుల అకాంక్షలను వారి త్యాగాలను తుంగలో తొక్కారని అవేదన వ్యక్తం చేశారు. మల్లి ఎన్నికలు వచ్చాయని మాయమాటలతో బిఆర్ఎస్, బిజెపి పార్టీలు మాయమాటలతో మోసపూరిత వాగ్దానాలతో వస్తారని వారి మాటలను నమ్మి మోసపోవద్దని మోసపోతే గోసపడతారని పేర్కొన్నారు. హస్తంగుర్తుకు ఒటువేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాకులు చల్లా నర్సింహ్మారెడ్డి, ఏనుగు జంగారెడ్డి, క్రిష్ణానాయక్, ఏనుగు శ్రావని,తొపాటు అయా గ్రామాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోలీస్‌పటేల్ అయినా... ఎమ్మెల్యే అయినా.. మీ సేవకుడినే

**- బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎమ్మెల్యే అంజయ్యయాదవ్**



అన్నారం గ్రామంలో ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అంజయ్యయాదవ్.

**షాద్‌నగర్, అక్టోంబర్ 31, (ప్రభాతవార్త) :** గతంలో పోలీస్‌పటేల్‌గా పనిచేసిన... ఇప్పుడు ఎమ్మెల్యేగా పనిచేస్తున్న నేను ఎప్పుడు మీ సేవకుడినే అంటూ బీఆర్ఎస్‌పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ ప్రజలకు అభివాదం చేశారు. మంగళవారం ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని అన్నారం, రాయికల్, చౌడమ్మగుట్ట తండాల గ్రామాల్లో ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ ముమ్మర ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ప్రజలు ఆయనకు బ్రహ్మరథం పడుతూ స్వాగతం పలికారు. మొదటగా చౌడమ్మ గుట్ట తండాలో ప్రచారం మొదలుపెట్టి అక్కడి నుంచి అన్నారం గ్రామానికి చేరుకున్నారు. అక్కడ సర్పంచి రాములుగౌడ్ మాట్లాడుతూ... ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ గ్రామాభివృద్ధి కోసం ఎన్నో నిధులు మంజూరు చేశారని అన్నారు. గ్రామాభివృద్ధికి ఎమ్మెల్యే కృషి చేస్తున్నారని, వచ్చే ఎన్నికల్లో సహితం ఆయనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఆశన్నగౌడ్ ,మాజీ ఎంపీపీ బెంది శ్రీనివాస్, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ వంకాయల నారాయణ రెడ్డి, సీనియర్ నాయకుడు మిట్టునాయక్, ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని వివిధ గ్రామ సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్ని ప్రచారం ఆసంతం ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ వెంటే ఉన్నారు.

## బీఆర్ఎస్ గెలుపునకు ప్రతికార్యకర్త సైనికుల్లా పని చేయాలి



ఎమ్మెల్యే సమక్షంలో పార్టీలో చేరుతున్న నాయకులు

**కొత్తూర్, అక్టోబర్ 31, ప్రభాతవార్త :**
కొత్తూర్ మున్సిపాలిటీ కేంద్రంలో మంగళవారం వివిధ పార్టీలకు చెందిన నాయకులు మున్సిపల్ ఛైర్‌పర్సన్ బాతుక లావణ్యదేవేందర్‌ముదిరాజ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ సమక్షంలో చేరారు. నూతనంగా చేరిన కర్రోళ్ల మహేందర్‌కి ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....బీఆర్ఎస్ అధికారంలోకి వస్తేనే రాష్ట్రం మరింత అబివృద్ధి చెందుతుందన్నారు. కాంగ్రెస్ పాలనలో కలతప్పిన మన నియోజకవర్గం ఎన్నడూ లేనివిధంగా అంజయ్యయాదవ్ కృషితో అన్ని విధాలుగా అబివృద్దిలో దూసుకుపోయిందన్నారు. ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసు కెళ్లి అభివృద్దిని ప్రజలకు వివరించి త్వరలో జరగబోయే ఎన్నికల్లో బీఆర్ ఎస్ పార్టీ గెలుపుకు ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో వైస్ చైర్మెన్ డోలి రవీందర్, కౌన్సిలర్ కోస్గి శ్రీనివాస్, ఎంపీటీసీ రాజేందర్‌గౌడ్, నాయకులు జోగు బాల్‌రాజ్, జంగగళ్ల ప్రవీణ , కటికె రాజు, గడ్డం రమేష్, మేకల రాఘవేందర్‌యాదవ్, ప్రవీణ , వెంకటే ష్ ఉన్నారు.

## బిఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం : ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

**-అన్నెబోయిన్‌పల్లి,సుద్దపల్లి గ్రామాలలో పర్యటన**



ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

**మాడ్గుల,అక్టోబర్31,ప్రభాతవార్త:-**
తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమం,అభివృద్ధి బిఆర్ఎస్ ప్రభుత్వంతో సాధ్యం అవుతుందని కల్వకుర్తి శాసన సభ్యులు గుర్క జైపాల్‌యాదవ్ అన్నారు. మంగళవారం మండలంలోని అన్నెబోయిన్‌పల్లి,సుద్దపల్లి గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలోని ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమం రంగానికి పెద్ద పీట వేసి అభివృద్దిలో రాష్ట్రన్ని పరుగులెత్తిస్తున్న ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేకర్‌రావును మరోమారు ముఖ్యమంత్రి చేయాలని కోరారు.కాంగ్రెస్,బీజెపి రాష్ట్రంలో అవకాశ వాద,కుట్ర రాజకీయాలు సాగిస్తున్నాయని మండిపడ్డారు.రాష్ట్రంలో బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చి హ్యాట్రిక్ సాదిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ పోల్లే కళయాదయ్య, ఎంపీటీసీ సభ్యులు గ్యార వెంకటయ్య,సింగిల్ విండో డైరెక్టర్ రాజవర్ధన్‌రెడ్డి,మాజీ ఎంపీపీ జైపాల్‌నాయక్,జైపాల్‌రెడ్డి, పవన్‌కుమార్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రావు, లాలయ్యగౌడ్,ధర్మరెడ్డి,విష్ణువర్ధన్‌రెడ్డి.యాదిరెడ్డి,సత్యనారయణగౌడ్,సంజీరెడ్డి,ఏర్పుల శివలింగం,షేక్ జమీల్,జంగయ్యగౌడ్,శ్రీశైలం,శేకర్ పాల్గోన్నారు.

## చరికొండ గ్రామ కాంగ్రెస్ ఎస్సీసెల్ నూతన కమిటి ఎన్నిక



నూతన కమిటి సభ్యులకు నియామక పత్రం అందజేస్తున్న మండల అధ్యక్షులు అశోక్

**కడ్తాల్, అక్టోబరు 31 ప్రభాతవార్త :**
కడ్తాల్ మండల పరిధిలోని చరికొండ గ్రామంలో ఎస్సీ సెల్ నూతన కమిటిని కడ్తాల్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు పోతుగంటి అశోక్, గ్రామపెద్దల సమక్షంలో ఎన్నుకోవడం జరిగింది. ఎస్సీ సెల్ అధ్యక్షులుగా కొత్తపల్లి హరిచంద్ర, ఉపాధ్యక్షులుగా అల్లంపల్లి ఫకీర, సెక్రెటరీగా గడుసు సురేష్, జనరల్ సెక్రెటరీగా సాప శ్రీశైలం కోశాధికారిగా గుడిగే వరుణ్‌లను కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. కార్యక్రమంలో ఎస్సీ సెల్ కడ్తాల్ మండల వైస్ ప్రెసిడెంట్ సిద్దిగారి సురేష్, కడ్తాల్ మండల జనరల్ సెక్రెటరీ సాపకృష్ణ, ఎన్ఎస్‌యుఐ గ్రామ అధ్యక్షులు ఈర్లపల్లి మల్లేష్, మాజీ సర్పంచ్ యాదయ్య, తుమ్మలూరి పురుషోత్తం, కంబాలపల్లి రాజు, గోపాల్, పగడాల అంజయ్య, సాప శ్రీను, సాప అరవింద్, కొత్తపల్లి జంగయ్య, మాజీ సర్పంచ్ జంగయ్య, అల్లంపల్లి యాదయ్య, పోతే దుర్గయ్య, కొత్తపల్లి పుల్లయ్య పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం



ఆత్మీయ సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు

**షాబాద్, అక్టోబర్ 31, ప్రభాతవార్త :**
షాబాద్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1985-86 విద్యా సంవత్సరంలో చదువుకున్న పూర్వ విద్యార్థులు మంగళవారం కలుసుకుని తీపి జ్ఞాపకాలు పంచుకున్నారు. చిన్నతనంలో ఏర్పడిన స్నేహబంధం ఎప్పటికి మరిచిపోనిది, విడదీయరానిదని గుర్తుచేసుకున్నారు. వ్యాపార, ఉద్యోగ,కుటుంబాల రీత్యా ఎక్కడెక్కడో స్థిరపడినవారు ఒక్క చోటికి రావడం ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. ఈరోజు ఎంతో సంతోషంగా ఉందని పూర్వ విద్యార్థులు సందడిగా గడిపారు. ఈకార్యక్రమంలో పూర్వ విద్యార్థులు గడ్డం రమేష్‌గుప్తా, సాయిరాంగుప్త, దర్పల్లి రాజుగౌడ్, జడల రవిగౌడ్, బస్వరాజ్, భీష్మచారి, సురేష్,మహేందర్‌రెడ్డి, వెంకటేష్‌గౌడ్, కె.రాజు తదితరులు ఉన్నారు.

## దుబ్బాక బిఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డిపై దాడి చేయడం సిగ్గుచేటు



**తలకొండపల్లి అక్టోబర్31,ప్రభాతవార్త :** ప్రజాస్వామ్యంలో దాడులు చేయడం మంచి పద్దతి కాదని,ప్రభాకర్‌రెడ్డి ఎదుగుదలను చూసి ఎన్నికల్లో ఎలాగైనా గెలుస్తాడని భావించి కొంతమంది ప్రతిపక్ష నాయకులు దాడి చేసి గాయపరచడం అత్యంత దారుణమని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సిఎల్ శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు.మంగళవారం శ్రీనివాస్ యాదవ్ విలేకర్లతో మాట్లాడుతూ....ప్రజాస్వామ్యంలో ఎవరినైనా రాజకీయంగా ఎదుర్కొనాలని,భౌతిక దాడులకు దిగడం సరికాదని అన్నారు.ఎన్నికల్లో ఓటమి ఖాయమని తేలడంతో కాంగ్రెస్ పార్టీ తమ నాయకులపై ఇలాంటి దాడులకు వడిగడుతున్నారని అన్నారు.ప్రజాస్వామ్యంలో హింసకు తావు లేదు.ఈ దాడిపై ఎన్నికల సంఘం కఠిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పి కోఆప్షన్ సభ్యులు మూజీబుర్ రహేమాన్,గ్రామ కమిటీ అధ్యక్షుడు శ్రీకాంత్ యాదవ్,వార్డు సభ్యులు యాదయ్య,విజయ్ కుమార్,శ్రీరామ్,నాయకులు పొద్దుటూరి రాజు గుప్తా,అభిలాష్ గౌడ్,జగన్,అఖిల్,సాయి,పాల్గొన్నారు.

## ఇతర పార్టీల నుండి కాంగ్రెస్‌లోకి వలసలు

**కొత్తూర్, అక్టోబర్ 31, ప్రభాతవార్త :**
బీఆర్ఎస్ పాలన పూర్తిగా రజాకార్ల పాలనగా మారిందని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వీర్లపల్లి శంకర్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ చేపట్టిన 6పథకాలను ఆకర్శితులై ఇతర పార్టీల నుండి కాంగ్రెస్‌లోకి వస్తున్నారని తెలిపారు. మంగళవారం కొత్తూర్ మండలంలోని ఎనుగుల మదుగుతండా గ్రామానికి చెందిన ఇతర పార్టీల వారు సిద్దాపూర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎల్లారం శేఖర్‌రెడ్డి పాత్లవత్ గోవింద్‌నాయక్, రాంచెందర్ ఆధ్వర్యంలో వీర్లపల్లి శంకర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. పార్టీ చేయని వాళ్లు వై.ఎం తండా డిప్యూటీ సర్పంచ్ పి.వాల్యానాయక్,మాజీ ఎంపీటీసీ రాంజీ పిత్యానాయక్, వార్డు సభ్యులు పత్లవత్ రమేష్‌నాయక్, సువాలి హన్మంత్‌నాయక్, నాయకులు నార్యనాయక్, వాల్యానాయక్, నరేష్‌నాయక్, లక్ష్మణ్‌నాయక్, మూడవత్ హన్మంత్‌నాయక్, రెడ్యానాయక్, తుల్చయనాయక్, సంతోష్ నాయక్, వీర్లపల్లి శంకర్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.



ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

